1. Which of the following are flowering plants?

A. Bryophytes
B. Pteridophytes
C. Gymnosperms
D. Angiosperms

Choose the correct answer:

(1) A, B & C only
(2) B & C only
(3) C & D only
(4) B & D only

క్రింది వాటిలో పుష్పించే మొక్కలు ఏవి?

A. బ్రయోఫైట్స్
B. టెరిడోఫైట్స్
C. వివృత్త బీజాలు
D. ఆవృత్త బీజాలు

సరైన జవాబుని ఎంచుకోండి:

(1) A, B & C మాత్రమే
(2) B & C మాత్రమే
(3) C & D మాత్రమే
(4) B & D మాత్రమే

2. Temporary hardness in water is mainly due to the presence of:

(1) Sulphates of magnesium and calcium
(2) Nitrates of calcium and magnesium
(3) Bicarbonates of calcium and magnesium
(4) Chlorides of magnesium and calcium

నీటిలో తాత్కాలిక కాఠిన్యం ప్రధానంగా దీని ఉనికి కారణంగా వస్తుంది:

(1) మెగ్నీషియం మరియు కాల్షియంల సల్ఫేట్లు
(2) కాల్షియం మరియు మెగ్నీషియంల నైట్రేట్లు
(3) కాల్షియం మరియు మెగ్నీషియంల బైకార్బోనేట్లు
(4) మెగ్నీషియం మరియు కాల్షియంల క్లోరైడ్లు

3. Only transgenic Bt crop that has approval for commercial cultivation in India is:

(1) Cotton
(2) Brinjal
(3) Chilli
(4) Sesame

భారతదేశంలో వాణిజ్య సాగుకు ఆమోదం పొందిన ఒకే జన్యుమార్పిడి Bt పంట:

(1) పత్తి
(2) వంకాయ
(3) మిరపకాయ
(4) నువ్వులు

4. Why is mercury used as thermometric substance in thermometers?

A. It is a good thermal conductor.

B. Its thermal expansion is uniform.

C.. It is opaque and shining.

D. It easily sticks to the walls of the glass tube.

Select the correct answer:

(1) A & B only (2) C & D only

(3) A, B & C only (4) A, B, C & D

పాదరసాన్ని ఉష్ణమాపకాలలో ఉష్ణమాపక పదార్థంగా ఎందుకు ఉపయోగిస్తారు?

A. అది ఒక ఉత్తమ ఉష్ణ వాహకము.

B. దాని ఉష్ణవ్యాకోచము ఏకరీతిగా వుంటుంది.

C. అది అపారదర్శక పదార్థము మరియు మెరుస్తుంది.

D. అది గాజు గొట్టము గోడలకు సులభంగా అతుక్కుంటుంది.

సరియైన జవాబును ఎంచుకోండి:

(1) A & B మాత్రమే (2) C & D మాత్రమే

(3) A, B & C మాత్రమే (4) A, B, C & D

5. It is a general practice in some western countries to use electrolytes to ease the melting of ice from sidewalks, streets, highways etc. Which of the following electrolyte is most efficient in melting ice faster?

(1) NaCl (2) $CaCl_2$ (3) HCl (4) $C_{12}H_{22}O_{11}$

కొన్ని పాశ్చాత్య దేశాలలో, కాలిబాటలు, వీధులు, జాతీయ రహదారులు మొదలగు చోట్ల పేరుకుపోయిన మంచు గడ్డలను కరిగించుటలో ఎలక్ట్రోలైటులను వాడతారు. ఈ క్రింది ఎలక్ట్రోలైటులలో ఏది మిక్కిలి సమర్థవంతమైనది?

(1) NaCl (2) $CaCl_2$ (3) HCl (4) $C_{12}H_{22}O_{11}$

6. What is the normal range of body mass index (BMI) for adults?

(1) 15.5 – 19.9 (2) 18.5 – 24.9

(3) 18.5 – 29.9 (4) 22.5 – 26.4

పెద్దలకు బాడీ మాస్ ఇండెక్స్ (BMI) యొక్క సాధారణ పరిధి ఏమిటి?

(1) 15.5 – 19.9 (2) 18.5 – 24.9

(3) 18.5 – 29.9 (4) 22.5 – 26.4

7. Which of the following are emerging infectious diseases?

A. SARS
B. Japanese encephalitis
C. Kala-azar
D. Nipah virus disease

Select the correct answer:

(1) A & C only
(2) A, B & D only
(3) B, C & D only
(4) C & D only

క్రింది వాటిలో ఏవి బయటపడుతున్న అంటు వ్యాధులు?

A. సార్స్/SARS
B. జపనీస్ ఎన్సెఫాలిటిస్
C. కాలా-అజర్
D. నిపా వైరస్ వ్యాధి

సరైన జవాబును ఎంచుకోండి:

(1) A & C మాత్రమే
(2) A, B & D మాత్రమే
(3) B, C & D మాత్రమే
(4) C & D మాత్రమే

8. The process of using micro-organisms to degrade substances that contribute to environmental pollution (for eg. oil spills) is called:

(1) Bioremediation
(2) Bioprospecting
(3) Gene therapy
(4) Proteome technique

పర్యావరణ కాలుష్యానికి దోహదపడే పదార్థాలను క్షీణింపజేయడానికి సూక్ష్మ జీవులను ఉపయోగించే ప్రక్రియను (ఉదా. చమురు చిందటం) ఈ విధంగా పిలుస్తారు:

(1) జీవ చికిత్స/బయోరెమిడియేషన్
(2) జీవ ప్రక్రియ/బయోప్రోస్పెక్టింగ్
(3) జన్యు చికిత్స/జెనే థెరపీ
(4) ప్రోటీమ్ టెక్నిక్

9. Optical fibre is at the heart of the modern optical fibre communications system. Which of the following laws play an important role in the propagation of light through the optical fibre?

(1) The principle of least action
(2) Snell's Law
(3) Raman effect
(4) Law of reflection

ఆప్టికల్ ఫైబర్, ఆధునిక ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్ సిస్టమ్‌లో గుండె కాయ వంటిది. ఆప్టికల్ ఫైబర్ ద్వారా కాంతిని వ్యాప్తి చేయడంలో క్రింది వాటిలో ఏ సూత్రం ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది?

(1) కనీస చర్య సూత్రం/ The principle of least action
(2) స్నెల్ సూత్రం / Snell's Law
(3) రామన్ ప్రభావం/ Raman effect
(4) పరావర్తన సూత్రం/ Law of reflection

10. Which of the following are the Eco-Sensitive Zones of Telangana?

A. Pakhal Wildlife Sanctuary

B. Nagarjuna Sagar-Srisailam Wildlife Sanctuary

C. Manjeera Wildlife Sanctuary

D. Kinnerasani Wildlife Sanctuary

E. Pocharam Wildlife Sanctuary

Select the correct answer:

(1) A, B & C only
(2) A, C, D & E only
(3) B, C, D & E only
(4) A, B, D & E only

ఈ క్రింది వాటిలో తెలంగాణలోని ఎకో-సెన్సిటివ్ జోనులు ఏవి?

A. పాకాల వన్యప్రాణుల అభయారణ్యం

B. నార్జున సాగర్-శ్రీశైలం వన్యప్రాణుల అభయారణ్యం

C. మంజీరా వన్యప్రాణుల అభయారణ్యం

D. కిన్నెరసాని వన్యప్రాణుల అభయారణ్యం

E. పోచారం వన్యప్రాణుల అభయారణ్యం

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A, B & C మాత్రమే
(2) A, C, D & E మాత్రమే
(3) B, C, D & E మాత్రమే
(4) A, B, D & E మాత్రమే

11. Which one of the following organisations launched global initiative to conserve one trillion trees around the world?

(1) United Nations Environment Programme

(2) World Economic Forum

(3) World Bank

(4) World Health Organisation

ఈ క్రింది వాటిలో ఏ సంస్థ ప్రపంచంలో ఒక ట్రిలియన్ వృక్షాలను సంరక్షించేందుకు ప్రపంచ స్థాయి చొరవను చేపట్టినది?

(1) ఐక్యరాజ్య సమితి పర్యావరణ విభాగం

(2) ప్రపంచ ఆర్థిక ఫోరం

(3) ప్రపంచ బ్యాంక్

(4) ప్రపంచ ఆరోగ్య సంస్థ

12. Match the following tiger reserves with their state of location:

Tiger Reserve	State of Location
A. Kamlang	1. Chhattisgarh
B. Udanti-Sitanadi	2. Madhya Pradesh
C. Dandeli-Anshi	3. Arunachal Pradesh
D. Satpura	4. West Bengal
	5. Karnataka

Select the correct answer:

(1) A-5; B-1; C-4; D-3
(2) A-3; B-5; C-4; D-1
(3) A-4; B-3; C-1; D-2
(4) A-3; B-1; C-5; D-2

ఈ క్రింది పులుల అభయారణ్యాలను అవి ఉన్న రాష్ట్రాలతో జతపరచుము:

పులుల అభయారణ్యం	రాష్ట్రం
A. కామ్లంగ్	1. ఛత్తీస్‌ఘర్
B. ఉదాంతి-సీతానది	2. మధ్య ప్రదేశ్
C. దందేలి-ఆన్షీ	3. అరుణాచల్ ప్రదేశ్
D. సాత్పుర	4. పశ్చిమ బెంగాల్
	5. కర్నాటక

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A-5; B-1; C-4; D-3
(2) A-3; B-5; C-4; D-1
(3) A-4; B-3; C-1; D-2
(4) A-3; B-1; C-5; D-2

13. Glaciers of the following state are losing mass faster when compared to other states:

(1) Himachal Pradesh
(2) Meghalaya
(3) Sikkim
(4) Mizoram

ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఈ క్రింది రాష్ట్రంలో హిమానీనదాలు వేగంగా తమ ద్రవ్య రాశిని కోల్పోతున్నాయి:

(1) హిమాచల్ ప్రదేశ్
(2) మేఘాలయ
(3) సిక్కిం
(4) మిజోరం

14. Consider the following in relation to India's first electric vehicle charging station powered by food waste:

A. The station, a first-of-its-kind, will generate 220 units of electricity from food waste.

B. The inauguration of the station was done by the Minister for Environment, Forests and Climate Change.

C. The Brihanmumbai Municipal Corporation (BMC) is planning to set up similar stations in its 24 administrative areas.

D. The project is a joint venture between the BMC and Aero Care Clean Energy.

E. Along with powering street lights, this energy plant will now charge electric vehicles too.

Select the correct answer:

(1) A, B & C only

(2) A, B & E only

(3) A, C, D & E only

(4) B, C, D & E only

ఆహార వ్యర్థాలతో నడిచే భారతదేశపు మొట్టమొదటి ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్ కు సంబంధించి ఈ క్రింది వాటిని గ్రహించుము:

A. ఈ స్టేషన్ మొట్టమొదటి రకానికి చెందింది, ఇది ఆహార వ్యర్థాల నుండి 220 యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది.

B. ఈ స్టేషన్‌ను, పర్యావరణ, అటవీ, వాతావరణ మంత్రి ప్రారంభించాడు.

C. బ్రిహాన్ ముంబై మునిసిపల్ కార్పోరేషన్ (BMC) ఇటువంటి స్టేషన్లను తన 24 పరిపాలక ప్రాంతాలలో ఏర్పాటు చేయనుంది.

D. ఈ ప్రాజెక్ట్ బి.ఎం.సి., ఎయిరోకేర్ క్లీన్ ఎనర్జీల జాయింట్ వెంచర్.

E. వీధి దీపాలకు విద్యుత్తును ఇవ్వడంతోబాటు ఈ ఎనర్జీ ప్లాంట్ ఇప్పుడు ఎలెక్ట్రిక్ వాహనాలను కూడా చార్జ్ చేస్తుంది.

సరైన జవాబును ఎంచుకోండి:

(1) A, B & C మాత్రమే

(2) A, B & E మాత్రమే

(3) A, C, D & E మాత్రమే

(4) B, C, D & E మాత్రమే

15. Arrange the following health related schemes of the Government of India in chronological order:

A. Janani Suraksha Yojana (JSY)

B. PM Matru Vandana Yojana (PMMVY)

C. PM Surakshit Matritva Abhiyan (PMSMA)

D. Surakshit Matritva Aashwasan (SUMAN)

Choose the correct order:

(1) A, C, B, D
(2) C, B, A, D
(3) A, B, D, C
(4) B, C, D, A

క్రింది భారత ప్రభుత్వపు ఆరోగ్య సబంధిత పథకాలను కాలక్రమానుసారంగా అమర్చండి:

A. జననీ సురక్ష యోజన (JSY)

B. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన (PMMVY)

C. ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (PMSMA)

D. సురక్షిత్ మాతృత్వ ఆశ్వాసన్ (SUMAN)

సరైన క్రమాన్ని ఎంపిక చేయండి:

(1) A, C, B, D
(2) C, B, A, D
(3) A, B, D, C
(4) B, C, D, A

16. On the basis of time, agricultural credit needs of the Indian farmers can be classified into:

A. Medium term loans from 15 months to 5 years

B. Short-term loans up to 15 months

C. Long-term loans beyond 5 years

Choose the correct answer:

(1) A & B only
(2) A, B & C
(3) A & C only
(4) B & C only

కాలం (సమయం) ఆధారంగా, భారతీయ రైతుల వ్యవసాయ రుణ అవసరాలను ఇలా వర్గీకరించవచ్చు:

A. 15 నెలల నుండి 5 సంవత్సరాల వరకు-మధ్యకాలిక రుణాలు

B. 15 నెలల వరకు-స్వల్పకాలిక రుణాలు

C. ఐదు (5) సంవత్సరాలకు పైబడినవి దీర్ఘకాలిక రుణాలు

సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి:

(1) A & B మాత్రమే
(2) A, B & C
(3) A & C మాత్రమే
(4) B & C మాత్రమే

17. India's position/place in the steel producing countries in the world in 2015 was:

(1) Second largest steel producer (2) Third largest steel producer

(3) Fourth largest steel producer (4) Fifth largest steel producer

2015లో ప్రపంచంలో ఉక్కు (స్టీల్) ఉత్పత్తి చేసే దేశాలలో భారతదేశం స్థానం:

(1) రెండవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు (2) మూడవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు

(3) నాల్గవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు (4) ఐదవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారు

18. One of the following programmes was announced in the Union Budget for 2022-23 to develop ropeways in hilly areas in India:

(1) Bharatmala (2) Girijanmala (3) Parvatmala (4) Skywaymala

భారతదేశంలోని కొండ ప్రాంతాలలో రోప్‌వేలను అభివృద్ధి చేయడానికి 2022-23 కేంద్ర బడ్జెట్‌లో క్రింది కార్యక్రమాలలో ఒకటి ప్రకటించబడింది:

(1) భారతమాల (2) గిరిజనమాల (3) పర్వతమాల (4) స్కైవేమాల

19. Match the following:

Institution.	Chairperson/Advisor
A. Chief Economic Advisor, GOI	1. Y.V. Reddy
B. Chairperson of National Bank for Financing Infrastructure and Development	2. N.K. Singh
C. 14th Finance Commission of India Chairman	3. K.V. Kamath
	4. V. Anantha Nageswaran

Choose the correct pairs:

(1) A-2; B-4; C-1 (2) A-4; B-3; C-1 (3) A-4; B-1; C-2 (4) A-1; B-3; C-2

క్రింది వాటిని జతపరచండి:

సంస్థ	చైర్‌పర్సన్/సలహాదారు
A. ప్రధాన ఆర్థిక సలహాదారు, భారత ప్రభుత్వం	1. వై.వి. రెడ్డి
B. నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ చైర్‌పర్సన్	2. ఎన్.కె. సింగ్
C. భారత దేశ 14వ విత్త సంఘం ఛైర్మన్	3. K.V. కామత్
	4. వి. అనంత నాగేశ్వరన్

సరైన జతలను ఎంపిక చేయండి:

(1) A-2; B-4; C-1 (2) A-4; B-3; C-1 (3) A-4; B-1; C-2 (4) A-1; B-3; C-2

20. Read the following statements about the 'Mahila Shakti Kendras' (MSKs):

A. It is a Centrally-sponsored scheme.

B. The shares of Centre and States are in the ratio of 50:50.

C. The scheme is meant for the rural women empowerment.

Choose the correct statement(s):

(1) A, B & C
(2) A & B only
(3) B only
(4) A & C only

'మహిళా శక్తి కేంద్రాల' (MSKల) గురించి క్రింది వ్యాఖ్యలను చదవండి:

A. ఇది కేంద్ర ప్రాయోజిత పథకం.

B. కేంద్రం-రాష్ట్రాల వాటాలు 50:50 నిష్పత్తిలో ఉన్నాయి.

C. ఈ పథకం గ్రామీణ మహిళా సాధికారికత కోసం ఉద్దేశించబడింది.

సరైన వ్యాఖ్య(ల)ను ఎంపికచేయండి:

(1) A, B & C
(2) A & B మాత్రమే
(3) B మాత్రమే
(4) A & C మాత్రమే

21. Match the following schemes introduced by the Telangana government to help the handloom weavers with their core objectives:

Scheme/Programme	Objective/purpose
A. Chenetha Mitra	1. Thrift fund scheme
B. Nethannaku Cheyutha	2. Reducing the burden of interest on handloom weavers
	3. Input-subsidy linked wage compensation scheme

Choose the correct pairs:

(1) A-3; B-2
(2) A-2; B-1
(3) A-3; B-1
(4) A-1; B-3

చేనేత కార్మికులకు సహాయం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్రింది పథకాలను వాటి ప్రధాన లక్ష్యాలతో జతపరచండి:

స్కీమ్/ప్రోగ్రామ్	ఉద్దేశం/లక్ష్యం
A. చేనేత మిత్ర	1. పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) పథకం
B. నేతన్నకు చేయూత	2. చేనేత నేత పనివారిపై వడ్డీ భారాన్ని తగ్గించడం
	3. ఇన్‌పుట్-సబ్సిడీ లింక్డ్ వేతన పరిహారం పథకం

సరైన జతలను ఎంపిక చేయండి:

(1) A-3; B-2
(2) A-2; B-1
(3) A-3; B-1
(4) A-1; B-3

22. As per the new Industrial Policy Framework for the State of Telangana 2014, which of the following categories were covered for receiving financial/fiscal benefits?

A. Women entrepreneurs
B. Micro/small enterprises
C. Medium enterprises
D. Large industries

Select the correct answer:

(1) A & C only (2) B & D only (3) A, B & C only (4) A, B, C & D

తెలంగాణ రాష్ట్రం నూతన పారిశ్రామిక విధాన చట్రం (ఫ్రేమ్ వర్క్) 2014 ప్రకారం, ఆర్థిక/విత్త ప్రయోజనాలను పొందడం కోసం క్రింది కేటగిరీలలో ఏవి కవర్ చేయబడ్డాయి?

A. మహిళా పారిశ్రామికవేత్తలు
B. సూక్ష్మ/చిన్న తరహా సంస్థలు.
C. మధ్య తరహా సంస్థలు
D. పెద్ద పరిశ్రమలు

సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(1) A & C మాత్రమే
(2) B & D మాత్రమే
(3) A, B & C మాత్రమే
(4) A, B, C & D

23. Match the following sectors with regard to highest share (%) of power connections in the districts of Telangana as of 2020-21:

Sector of Highest % of Power Connections	**District**
A. Agriculture	1. Ranga Reddy
B. Domestic	2. Medchal-Malkajgiri
C. Industrial	3. Medak
	4. Hyderabad

Choose the correct answer:

(1) A-2; B-1; C-4 (2) A-3; B-4; C-2 (3) A-4; B-2; C-1 (4) A-3; B-2; C-4

2020-21 నాటికి తెలంగాణ జిల్లాల్లో విద్యుత్ కనెక్షన్‌లలో అత్యధిక వాటా (%)కు సంబంధించి క్రింది రంగాలను సంబంధిత జిల్లాలతో జతపరచండి :

అత్యధిక % విద్యుత్ కనెక్షన్ గల రంగం	**జిల్లా**
A. వ్యవసాయం	1. రంగారెడ్డి
B. గృహ/డొమెస్టిక్	2. మేడ్చల్-మల్కాజిగిరి
C. పారిశ్రామిక/ఇండస్ట్రియల్	3. మెదక్
	4. హైదరాబాద్

సరైన జవాబును ఎంచుకోండి:

(1) A-2; B-1; C-4 (2) A-3; B-4; C-2 (3) A-4; B-2; C-1 (4) A-3; B-2; C-4

24. Which of the following statements are correct in relation to the Ramappa temple in Telangana?

A. This temple is located in Mulugu district.

B. It was declared as the 'World Heritage Site' by the UNESCO in 2020.

C. This is also known as Rudreshwara temple.

D. Floating bricks were used in its construction.

Choose the correct statements:

(1) A & D only
(2) B & C only
(3) A, C & D only
(4) B, C & D only

తెలంగాణలోని రామప్ప గుడికి సంబంధించిన క్రింది వ్యాఖ్యలలో సరియైనవి ఏవి?

A. ఈ గుడి ములుగు జిల్లాలో ఉంది.

B. యునెస్కో (UNESCO) దీనిని 'ప్రపంచ వారసత్వ సంపద'గా 2020లో ప్రకటించింది.

C. దీనిని రుద్రేశ్వర దేవాలయం అని కూడా పిలుస్తారు.

D. దీని నిర్మాణంలో తేలియాడే ఇటుకలను ఉపయోగించారు.

సరైన వ్యాఖ్యలను ఎంచుకోండి:

(1) A & D మాత్రమే
(2) B & C మాత్రమే
(3) A, C & D మాత్రమే
(4) B, C & D మాత్రమే

25. Which of the following census recorded the lowest sex ratio in India?

(1) 1981
(2) 1991
(3) 2001
(4) 2011

ఈ క్రింది ఏ జనాభా గణాంకాలలో భారతదేశంలో స్త్రీ-పురుష నిష్పత్తి అత్యల్పంగా నమోదైంది?

(1) 1981
(2) 1991
(3) 2001
(4) 2011

26. Consider the following in relation to the Hyderabad Civil Service (HCS):

A. The HCS was inaugurated in the year 1884.

B. The introduction of HCS was constructive engagement of Mir Osman Ali Khan.

C. The selected candidates were trained at Nizam College.

D. To inculcate administrative practices the HCS trainees were sent to British India to work with officers.

Select the correct answer:

(1) A, B & C only (2) A, B & D only

(3) A, C & D only (4) B, C & D only

హైదరాబాద్ సివిల్ సర్వీస్ (HCS) కు సంబంధించి ఈ క్రింది వాటిని గ్రహించుము:

A. హెచ్.సి.ఎస్.ను 1884లో ప్రారంభించారు.

B. హెచ్.సి.ఎస్. ను ప్రవేశ పెట్ట బడటం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ నిర్మాణాత్మక నిశ్చయం.

C. ఎంపికైన అభ్యర్థులకు నిజాం కళాశాలలో శిక్షణ ఇచ్చేవారు.

D. పరిపాలన పద్ధతులను పెంపొందించు కోవడానికి ఈ హెచ్.సి.ఎస్. ట్రైనీలను భారత బ్రిటీషు అధికారులతో పనిచేయడానికి పంపేవారు.

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A, B & C మాత్రమే (2) A, B & D మాత్రమే

(3) A, C & D మాత్రమే (4) B, C & D మాత్రమే

27. Match the following industries with the places where they were established during the period of last Nizam:

Name of the Industry	**Place**
A. Azam Jahi Textile Mills	1. Bodhan
B. Alcohol Factory	2. Yadgir
C. Hyderabad Chemicals & Fertilizers	3. Warangal
D. Oil Pressing Factory	4. Hyderabad
	5. Bellampally

Select the correct answer:

(1) A-4; B-5; C-3; D-2

(2) A-2; B-1; C-3; D-5

(3) A-3; B-2; C-4; D-5

(4) A-3; B-1; C-5; D-2

ఈ క్రింది చివరి నిజాం కాలంలో నెలకొల్పిన పరిశ్రమలను వాటి ప్రాంతాలతో జతపరచుము:

పరిశ్రమ పేరు	**ప్రాంతం**
A. ఆజం ఝాహి టెక్స్ టైల్ మిల్లు	1. బోధన్
B. ఆల్కహాల్ ఫ్యాక్టరీ	2. యాద్గిర్
C. హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్	3. వరంగల్
D. ఆయిల్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీ	4. హైదరాబాద్
	5. బెల్లంపల్లి

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A-4; B-5; C-3; D-2

(2) A-2; B-1; C-3; D-5

(3) A-3; B-2; C-4; D-5

(4) A-3; B-1; C-5; D-2

28. Who wrote the poetic verses, "Puttuka Needi-Chaavu Needi: Bratukanta Deshaanidi"?

(1) Dashradhi Krishnamacharya

(2) Kaloji Narayana Rao

(3) C. Narayana Reddy

(4) Suddala Hanumanthu

"పుట్టుక నీది – చావు నీది: బ్రతుకంతా దేశానిది" అనే కవితా పంక్తులు ఎవరివి?

(1) దాశరధి కృష్ణమాచార్య

(2) కాళోజీ నారాయణ రావు

(3) సి.నారాయణ రెడ్డి

(4) సుద్దాల హనుమంతు

29. With regard to the GRID policy of the Government of Telangana, which of the following statements are correct?

A. As per the Telangana government, it is 'Growth in dispersion (GRID)' policy.

B. The government provides special incentives to the companies that set up their units beyond Hyderabad.

C. Special incentives will be provided if they set up their units beyond the western part of Hyderabad.

D. IT parks in Pocharam and Kompally are under development.

Select the correct answer:

(1) A, B, C & D (2) A & B only (3) C & D only (4) A, C & D only

తెలంగాణ ప్రభుత్వ గ్రిడ్ (GRID) విధానానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో సరైనవి ఏవి?

A. తెలంగాణ ప్రభుత్వం ప్రకారం, ఇది 'గ్రోత్ ఇన్ డిస్పర్షన్ (GRID)' విధానం.

B. హైదరాబాద్‌ప్రాంతానికి వెలుపల యూనిట్లను ఏర్పాటు చేసుకునే కంపెనీలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందిస్తుంది.

C. హైదరాబాద్ పశ్చిమ ప్రాంతానికి వెలుపల యూనిట్లను ఏర్పాటు చేసుకుంటే ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పించ బడతాయి.

D. పోచారం, కొంపల్లిలో ఐటీ (IT) పార్కులు అభివృద్ధి దిశలో ఉన్నాయి.

సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(1) A, B, C & D (2) A & B మాత్రమే

(3) C & D మాత్రమే (4) A, C & D మాత్రమే

30. With regard to the Rythu Bima scheme of Telangana government, read the following statements:

A. The government provides a maximum of ₹10 lakh financial assistance under the scheme.

B. The claims under the scheme are settled within 10 days.

C. Under the scheme, 90% of the insurance premium is paid by the government.

Choose the correct statement(s):

(1) A & C only (2) A & B only (3) B only (4) A, B & C

తెలంగాణ ప్రభుత్వపు రైతు బీమా పథకానికి సంబంధించి ఈ క్రింది వ్యాఖ్యలను చదవండి:

A. ఈ పథకం క్రింద గరిష్ఠంగా ₹10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుంది.

B. ఈ పథకం క్రింద చెల్లింపులు 10 రోజులలో పరిష్కరించబడతాయి.

C. ఈ పథకం క్రింద బీమా ప్రీమియంలో 90% ప్రభుత్వం చెల్లిస్తుంది.

సరైన వ్యాఖ్య(ల)ను ఎంచుకోండి:

(1) A & C మాత్రమే (2) A & B మాత్రమే (3) B మాత్రమే (4) A, B & C

31. Find the next term in the following series:
క్రింది శ్రేణిలో తరువాత వచ్చే సంఖ్య ఏది ?
0,6,24,60,120,210, ?
(1) 336
(2) 326
(3) 340
(4) 338

32. A Woman points to a Man in a group and said "He is the Husband of only Granddaughter of Grandfather of my brother". How that man is related to the woman?
ఒక సమూహంలో ఉన్నఒక పురుషుణ్ణి చూపిస్తూ ఒక మహిళ ఈ విధంగా చెప్పింది. " అతను, నా సోదరుని యొక్క తాత గారి యొక్క ఒకేఒక మనవరాలి యొక్క భర్త". ఆ పురుషుడు, ఈ స్త్రీకి ఏమవుతాడు?
(1) Husband (భర్త)
(2) Grandfather (తాత గారు)
(3) Grandson (మనవడు)
(4) Father- in-law (మామ గారు)

33. If yesterday was Thursday, what will be the day after 163 days from today?
ఒకవేళ, నిన్న గురువారం అయితే, ఈ రోజు నుండి 163 రోజుల తరువాత వచ్చే రోజు ఏ వారం అవుతుంది?
(1) Friday (శుక్రవారం)
(2) Sunday (ఆదివారం)
(3) Tuesday (మంగళవారం)
(4) Monday (సోమవారం)

34. Population of six cities A, B, C, D, E and F from 2010 to 2015 is given in the following Table. What is the ratio between the population of the city C in 2012 and the total population of all the cities together in the year 2012?
క్రింది పట్టికలో 2010 నుండి 2015 వరకు A, B, C, D, E, మరియు F అనే 6 నగరాల జనాభా ఇవ్వబడింది. 2012 వ సంవత్సరంలో C నగర జనాభాకి, 2012 లో అన్ని నగరాల మొత్తం జనాభాకి నిష్పత్తి ఎంత?

Year/ సంవత్సరం	City (Population in lakhs)/ నగరం (జనాభా లక్షల్లో)					
	A	B	C	D	E	F
2010	125	210	85	150	98	138
2011	135	225	89	170	110	152
2012	142	240	91	180	130	160
2013	148	250	99	215	140	175
2014	155	270	105	230	145	190
2015	160	290	110	240	160	198

91

(1) 191:2000
(2) 197:2000
(3) 193:2000
(4) 199:2000

35. In a code language, if THINNING is written as VKNUYVEZ, then how PERCENTAGE is written in the same language?

ఒక కోడ్ భాషలో THINNING ని VKNUYVEZ గా రాస్తే, అదే భాషలో PERCENTAGE ని ఏ విధంగా రాస్తారు?

(1) RHWJNYGRZZ (2) RHWIAPKTDH

(3) RHWJPAKTDH (4) RHWINYGPXX

36. What is the value of the following if, + is changed to ×, – is changed to ÷, × is changed to – and ÷ is changed to + ?

ఒకవేళ, + ని × గా , – ని ÷ గా, × ని – గా, ÷ ని + గా మారిస్తే, క్రింది దాని విలువ ఎంత?

3050 + 2569 – 367 ×27÷259

(1) 5581 (2) 21582

(3) 7825800 (4) 78258

37. The sum of current ages of A and B is 42 years and after 9 years the ratio between their ages will be 2:3. What is the difference between their current ages? (in years)

A, B ల ప్రస్తుత వయస్సుల మొత్తం 42 సంవత్సరాలు. 9 సంవత్సరాల తరువాత వారి వయస్సుల నిష్పత్తి 2:3 అయితే, వారి ప్రస్తుత వయస్సుల మధ్య తేడా ఎంత? (సంవత్సరాల్లో)

(1) 6 (2) 8

(3) 9 (4) 12

38. What will be the next term in the following series?

క్రింది శ్రేణిలో తరువాత వచ్చే సంఖ్య ఏది ?

1.000, 0.3333, 0.2000, 0.1429, 0.1111, ?

(1) 0.0909 (2) 0.0769

(3) 0.0667 (4) 0.0588

39. In a certain code MODEL is written as '1532#', DEAR is written as '8#3%', MONEY is written as '7#52*' and MADE is written as '5#3%'. How is ROAM written in the same code?

ఒక కోడ్ భాషలో MODEL ని '1532#' గా, DEAR ని '8#3%' గా, MONEY ని '7#52*' గా, MADE ని '5#3%' రాస్తే, అదే భాషలో ROAM ని ఎలా రాస్తారు?

(1) 3#58 (2) 2%85

(3) 5%23 (4) 3*25

40. Income and Expenditure details of Five companies A,B,C,D and E are given in the following Bar chart. What is the average profit for all the five companies together (in Rs. Crores)?

క్రింద ఇచ్చిన బార్ చార్ట్ లో A,B,C,D,E అనే ఐదు కంపెనీల ఆదాయ, వ్యయాల వివరాలు ఇవ్వబడ్డాయి. ఐదు కంపెనీల యొక్క సగటు లాభం ఎంత? (రూ. కోట్లలో)



(1) 70.20
(2) 71.20
(3) 70.40
(4) 72.20

41. In a certain code 'support the other group' is written as 'ja pe la no' 'the mission gain support' is written as 'ke ja zi la', 'gain other than money' is written as 'fu no ho zi' and 'more support and money' is written as 're qi fu ja'. What is the code for 'mission'?

ఒక నిర్దిష్ట కోడ్ భాషలో 'support the other group' ని 'ja pe la no' గా, 'the mission gain support' ని 'ke ja zi la' గా, 'gain other than money' ని 'fu no ho zi' గా, 'more support and money' ని 're qi fu ja' గా రాస్తే, 'mission' యొక్క కోడ్ ఏమిటి?

(1) la
(2) zi
(3) ke
(4) ja

42. A is the brother of B. B is the sister of T. T is the mother of P. C is the brother of T and D is the husband of B. Q is the only son of R and R is the grandfather of P, how would 'T' be related to 'R'?

A, B యొక్క సోదరుడు. B, T యొక్క సోదరి. T, P యొక్క తల్లి. C, T యొక్క సోదరుడు. D, B యొక్క భర్త. Q, R యొక్క ఒకేఒక కొడుకు. R, P యొక్క తాత గారు అయితే, T, R కి ఏమవుతుంది?

(1) Sister-in-law/ మరదలు లేదా వదిన
(2) Granddaughter/ మనవరాలు
(3) Sister/ సోదరి
(4) Daughter-in-law/ కోడలు

43. In the question below are given two statements followed by two conclusions number I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the given conclusions logically follows from the statements disregarding commonly known facts and select the appropriate answer.

Statements:

All mirrors are phones

Some phones are gadgets

Conclusions:

I. Some gadgets are phones

II. Some gadgets are mirrors

(1) Only I follows

(2) Only II follows

(3) Both I and II follow

(4) Neither I nor II follow

క్రింద రెండు ప్రకటనలు, వాటిని అనుసరిస్తున్న I మరియు II నిర్ణయాలు ఇవ్వబడ్డాయి. ఇచ్చిన ప్రకటనలు నిజం కానప్పటికీ వాటిని నిజంగానే పరిగణించండి. అన్ని నిర్ణయాలు చదివిన తర్వాత, సాధారణంగా తెలిసిన వాస్తవాలను విస్మరించి, ఏవి, ఇచ్చిన ప్రకటనల తర్వాత, ఒక క్రమ పద్ధతిలో వస్తాయో నిర్ణయించి, సరైన జవాబును ఎంపిక చేయండి.



ప్రకటనలు: అన్ని దర్పణాలు ఫోన్లు.

కొన్ని ఫోన్లు గాడ్జెట్లు (పరికరాలు)

నిర్ణయాలు:

I. కొన్ని గాడ్జెట్లు ఫోన్లు

II. కొన్ని గాడ్జెట్లు దర్పణాలు

(1) ముగింపు I మాత్రమే అనుసరిస్తుంది

(2) ముగింపు II మాత్రమే అనుసరిస్తుంది

(3) ముగింపులు I,II రెండూ అనుసరిస్తాయి

(4) ముగింపులు I, II లు రెండూ అనుసరించవు

44. Point B is 3 meters North of point A. Point C is 3 meters West of point B. Point D is 6 meters South of point C. Point E is 11 meters East of point D. How far and in which of the direction is point E, with reference to point B?

పాయింట్ B, పాయింట్ A కి ఉత్తరాన 3 మీటర్ల దూరంలో ఉంది. పాయింట్ C, పాయింట్ B కి పశ్చిమాన 3 మీటర్ల దూరంలో ఉంది. పాయింట్ D, పాయింట్ C కి దక్షిణాన 6 మీటర్ల దూరంలో ఉంది. పాయింట్ E, పాయింట్ D కి తూర్పున 11 మీటర్ల దూరంలో ఉంది. పాయింట్ E, పాయింట్ B కి ఎంత దూరంలో, ఏ దిశలో ఉంది?

(1) 10 m, East/ 10 మీటర్లు, తూర్పు

(2) 10 m, South-East/ 10 మీటర్లు, ఆగ్నేయం

(3) 8 m, North-East/ 8 మీటర్లు, ఈశాన్యం

(4) 8 m, South/8 మీటర్లు, దక్షిణం

45. There is some relationship between the two terms on the left side of the sign :: . The same relationship exists between the two terms on the right side of the sign ::. Find the right answer from the following four alternatives.

:: గుర్తుకి ఎడమ ప్రక్కన ఉన్న రెండు పదాల మధ్య ఒక సంబంధం ఉంది. అదేవిధంగా, :: గుర్తుకి కుడి ప్రక్కన ఉన్న రెండు పదాల మధ్య కూడా అదే సంబంధం ఉండేట్లుగా క్రింద ఇచ్చిన నాలుగు ప్రత్యామ్నాయాల నుండి సరైన సమాధానాన్ని కనుక్కోండి.

ACFJ: ZXUQ :: EGJN: ?

(1) UTQL

(2) UTMQ

(3) VTQL

(4) VTQM

46. All the faces of a cube are painted with blue colour and then it is cut into 125 small equal cubes. How many small cubes will be formed having only one face coloured ?

ఒక ఘనానికి అన్నీవైపులా నీలం రంగు వేసిన తరువాత, దాన్ని 125 సమానమైన చిన్న ఘనాలుగా కత్తిరించారు. వాటిలో ఎన్ని చిన్న ఘనాలకు ఒకే ఒక్క ముఖంపై రంగు వేయబడి ఉంటుంది?

(1) 54

(2) 80

(3) 16

(4) 27

47. Identify the term which does not fit in the series.

క్రింది శ్రేణిలో ఇమడని పదాన్ని కనుక్కోండి?

G4T, J10R, M20P, P43N, S90L

(1) G4T

(2) J10R

(3) M20P

(4) S90L

48. What is the missing term in the following series?

క్రింది శ్రేణిలో తప్పిపోయిన పదాన్ని కనుక్కోండి.

J2Z, K4X, I7V, ? , H16R, M22P

(1) L11S

(2) I12T

(3) I11T

(4) L11T

49. Six boys, Suman, Suresh, Saketh, Sravan, Sumanth and Sandesh are sitting around a circular table and all of them are facing towards the centre of the circle. Sumanth is not sitting between Suresh and Sravan but someone else from the group. Suman sits to the left of Sandesh. Saketh is fourth to the right of Suman. Who is sitting exactly opposite to Sandesh?

ఆరుగురు బాలురు సుమన్, సురేశ్, సాకేత్, శ్రవణ్, సుమంత్, సందేశ్ లు వృత్తాకారంలో కూర్చుని, వృత్తం యొక్క కేంద్రం వైపు చూస్తున్నారు. సురేశ్, శ్రవణ్ ల మధ్య సుమంత్ కూర్చోలేదు కానీ, ఈ సమూహం నుండే మరొకరు కూర్చున్నారు. సుమన్, సందేశ్ కి ఎడమ ప్రక్కన కూర్చున్నాడు. సాకేత్, సుమన్ కి కుడి ప్రక్కన నాలుగో స్థానంలో ఉన్నాడు. సందేశ్ కి ఖచ్చితంగా ఎదురుగా ఎవరు కూర్చున్నారు?

(1) Saketh/ సాకేత్

(2) Sravan/ శ్రవణ్

(3) Suresh/ సురేశ్

(4) Sumanth/ సుమంత్

50. At what time between 5.30 and 6 will the hands of a clock be at right angles?

ఒక గడియారంలో 5.30, 6 గంటలకు మధ్య, రెండు ముళ్ళ మధ్య లంబకోణం ఎప్పుడు ఉంటుంది?

(1) $43\frac{5}{11}$ min. past 5/5 గంటల $43\frac{5}{11}$ నిమిషాలు

(2) $43\frac{7}{11}$ min. past 5/5 గంటల $43\frac{7}{11}$ నిమిషాలు

(3) $43\frac{6}{11}$ min. past 5 / 5 గంటల $43\frac{6}{11}$ నిమిషాలు

(4) $43\frac{8}{11}$ min. past 5/5 గంటల $43\frac{8}{11}$ నిమిషాలు

51. First anniversary of 'Shoonya' was held in India in 2022. In this context, read the following statements:

A. Shoonya is a consumer awareness campaign to reduce water pollution.

B. Shoonya is a consumer awareness campaign to reduce air pollution.

C. The campaign was held by the National Green Tribunal (NGT).

D. It is a campaign to promote use of Electric Vehicles (EVs).

E. It is India's zero pollution e-mobility campaign.

Choose the correct answer:

(1) A, B, C, D & E (2) A, C & E only (3) A, B & D only (4) B, D & E only

'శూన్య' మొదటి సంవత్సర వార్షికోత్సవం 2022లో భారతదేశంలో జరిగింది. ఈ సందర్భంగా ఈ క్రింది వ్యాఖ్యలను చదవండి:

A. నీటి కాలుష్యాన్ని తగ్గించడానికి వినియోగదారులకు అవగాహన ప్రచారంగా 'శూన్య' ఉపయోగపడుతుంది.

B. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి వినియోగదారులకు అవగాహన ప్రచారంగా 'శూన్య' వాడబడుతుంది.

C. జాతీయ హరిత ట్రిబ్యునల్ (NGT)చే ఈ ప్రచారం నిర్వహించబడింది.

D. ఇది ఎలక్ట్రిక్ వాహనాల (EVలు) వినియోగాన్ని ప్రోత్సహించే ఒక ప్రచారం.

E. భారతదేశపు జీరో (0) పొల్యూషన్ ఇ-మొబిలిటీ ప్రచారంగా ఇది ఉపయోగ పడుతుంది.

సరైన జవాబును ఎంచుకోండి:

(1) A, B, C, D & E (2) A, C & E మాత్రమే (3) A, B & D మాత్రమే (4) B, D & E మాత్రమే

52. Smt. Droupadi Murmu is the 15th President of India. In this context arrange the following former Presidents of India in the chronological order:

A. Dr. A.P.J. Abdul Kalam

B. Sri K.R. Narayanan

C. Sri Pranab Mukherjee

D. Smt. Pratibha Devisingh Patil

Choose the correct order:

(1) B, A, C, D (2) B, A, D, C (3) C, D, A, B (4) D, A, B, C

శ్రీమతి ద్రౌపది ముర్ము భారతదేశ 15వ రాష్ట్రపతి. ఈ సందర్భంగా కింద ఇవ్వబడిన భారత పూర్వ అధ్యక్షులను కాలక్రమానుసారంగా అమర్చండి:

A. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం

B. శ్రీ కె.ఆర్. నారాయణన్

C. శ్రీ ప్రణబ్ ముఖర్జీ

D. శ్రీమతి ప్రతిభా దేవీసింఘ్ పాటిల్

సరైన క్రమాన్ని ఎంపిక చేయండి:

(1) B, A, C, D (2) B, A, D, C (3) C, D, A, B (4) D, A, B, C

53. NITI Aayog's India Innovation Index-2021 is based on seven pillars. Which of the following are NOT part of them?

(1) Business environment and Legal environment

(2) Human capital and Investment

(3) Knowledge output and Knowledge diffusion

(4) Special Economic Zones (SEZs) and Export Processing Zones (EPZs)

నీతి ఆయోగ్ యొక్క ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్-2021 ఏడు స్తంభాలపై ఆధారపడింది. క్రింది వాటిలో ఏవి ఇందులో భాగం కాదు?

(1) వ్యాపార వాతావరణం, చట్టపరమైన వాతావరణం

(2) మానవ మూలధనం, పెట్టుబడి

(3) జ్ఞానోత్పత్తి, జ్ఞాన వ్యాప్తి

(4) ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (SEZలు), ఎగుమతి ప్రాసెసింగ్ జోన్‌లు (EPZలు)

54. Which one of the following is correct about the elimination of tuberculosis in India?

(1) The National Tuberculosis Elimination Programme (NTEP) was renamed as the Revised National Tuberculosis Control Programme (RNTCP).

(2) Ni-kshay Poshan Yojana provides ₹1,000/- to those on TB treatment as nutritional support.

(3) Pradhan Mantri TB Mukt Bharat Abhiyaan was launched in September 2022 by the President of India.

(4) Pradhan Mantri TB Mukt Bharat Abhiyaan is meant for the elimination of TB in India by 2027.

భారతదేశంలో క్షయవ్యాధి నిర్మూలన విషయంలో క్రింది వాటిలో ఏది సరైనది?

(1) జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం (NTEP) పేరును సవరించి జాతీయ క్షయ నియంత్రణ కార్యక్రమం (RNTCP) గా మార్చారు.

(2) ని-క్షయ్ పోషణ్ యోజన TB చికిత్సలో ఉన్న వారికి పోషకాహార మద్దతుగా ₹1,000/- అందిస్తుంది.

(3) 'ప్రధాన మంత్రి TB ముక్త్ భారత్ అభియాన్'ను సెప్టెంబర్ 2022లో భారత రాష్ట్రపతి ప్రారంభించారు.

(4) 2027 నాటికి భారతదేశంలో క్షయ వ్యాధి నిర్మూలన కోసం 'ప్రధాన మంత్రి TB ముక్త్ భారత్ అభియాన్' ఉద్దేశించబడింది.

55. What is PM-SHRI (PM Schools for Rising India) Schools Yojana of the Government of India?

A. It is a Centrally-sponsored yojana.

B. The yojana received approval from the Union Cabinet in September 2022.

C. The scheme's total project cost would be about ₹ 36,000 crore.

D. The scheme will showcase all components of National Education Policy (NEP)-2020.

Choose the correct answer:

(1) A, B, C & D
(2) A, B & D only
(3) B & D only
(4) A & C only

భారత ప్రభుత్వపు పి ఎమ్-శ్రీ (PM స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పాఠశాలల పథకం అంటే ఏమిటి?

A. ఇది కేంద్ర ప్రాయోజిత యోజన.

B. ఈ యోజనను కేంద్ర మంత్రి మండలి సెప్టెంబర్ 2022లో ఆమోదించింది.

C. ఈ పథకం యొక్క మొత్తం ప్రాజెక్ట్ వ్యయం సుమారు ₹ 36,000 కోట్లు.

D. జాతీయ విద్యా విధానం (NEP) - 2020లోని అన్ని విభాగాలకు అనుగుణంగా ఈ పథకం అమలు చేయబడుతుంది.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి:

(1) A, B, C & D
(2) A, B & D మాత్రమే
(3) B & D మాత్రమే
(4) A & C మాత్రమే

56. Which of the following states are granted 'in-principle' approval under the scheme for 'Promotion of Bulk Drug Parks' by the Central Government in August/September 2022?

A. Andhra Pradesh B. Chhattisgarh C. Gujarat

D. Himachal Pradesh E. Telangana

Choose the correct answer:

(1) A, C & D only
(2) B & E only
(3) C, D & E only
(4) A, B & C only

2022 ఆగస్టు/సెప్టెంబర్‌లో 'బల్క్ డ్రగ్ పార్కుల ప్రమోషన్' పథకం కింద కేంద్ర ప్రభుత్వంచే క్రింది వాటిలో ఏ రాష్ట్రాలకు 'సూత్రప్రాయంగా' అనుమతులు మంజూరు చేయబడ్డాయి?

A. ఆంధ్రప్రదేశ్ B. ఛత్తీస్‌గఢ్ C. గుజరాత్

D. హిమాచల్ ప్రదేశ్ E. తెలంగాణ

సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి:

(1) A, C & D మాత్రమే
(2) B & E మాత్రమే
(3) C, D & E మాత్రమే
(4) A, B & C మాత్రమే

57. With regard to the 36th National Games held in 2022, read the following pairs:

A. Host of the 36th National Games: Gujarat

B. Host of the 35th edition of the national games: Karnataka

C. Year of the 35th edition of national games held: 2015

Choose the correct pair(s):

(1) A & B only (2) B & C only (3) A & C only (4) A only

2022లో జరిగిన 36వ జాతీయ క్రీడలకు సంబంధించి క్రింది జతలను చదవండి:

A. 36వ జాతీయ క్రీడలకు ఆతిథ్య రాష్ట్రం: గుజరాత్

B. జాతీయ క్రీడల 35వ ఎడిషన్ ఆతిథ్య రాష్ట్రం : కర్ణాటక

C. జాతీయ క్రీడల 35వ ఎడిషన్ జరిగిన సంవత్సరం: 2015

సరైన జత(ల)ను ఎంపిక చేయండి:

(1) A & B మాత్రమే (2) B & C మాత్రమే (3) A & C మాత్రమే (4) A మాత్రమే

58. Match the following BIMSTEC Summits with the host countries:

Summit No.	Host Country
A. 2nd Summit	1. Sri Lanka
B. 3rd Summit	2. Nepal
C. 4th Summit	3. Myanmar
D. 5th Summit	4. India

Choose the correct pairs:

(1) A-4; B-3; C-1; D-2 (2) A-4; B-2; C-1; D-3

(3) A-2; B-4; C-3; D-1 (4) A-4; B-3; C-2; D-1

క్రింది BIMSTEC శిఖరాగ్ర సమావేశాలను వాటి ఆతిథ్య దేశాలతో జతపరచండి:

శిఖరాగ్ర సమావేశ సంఖ్య	ఆతిథ్య దేశం
A. 2వ శిఖరాగ్ర సమావేశం	1, శ్రీలంక
B. 3వ శిఖరాగ్ర సమావేశం	2. నేపాల్
C. 4వ శిఖరాగ్ర సమావేశం	3. మయన్మార్
D. 5వ శిఖరాగ్ర సమావేశం	4. భారతదేశం

సరైన జతలను ఎంపిక చేయండి:

(1) A-4; B-3; C-1; D-2 (2) A-4; B-2; C-1; D-3

(3) A-2; B-4; C-3; D-1 (4) A-4; B-3; C-2; D-1

59. Researchers published about Thiomargarita Magnifica in 2022. In this context, which one of the following is correct?

(1) It is a bacterium.

(2) It is a larger coral.

(3) It is smaller than the previously largest known bacterium.

(4) It contains three times more genes than most seagrass.

థియోమార్గరీటా మాగ్నిఫిక గురించి 2022లో పరిశోధకులు ప్రచురించారు. దీనికి సంబంధించి క్రింది వాటిలో ఏది సరైనది?

(1) ఇది ఒక బాక్టీరియా.

(2) ఇది పెద్ద పగడము.

(3) గతంలో తెలిసిన అతిపెద్ద బాక్టీరియా కంటే ఇది చిన్నది.

(4) ఇది చాలా ఎక్కువ సీగ్రాస్ (సముద్రపు గడ్డి) కంటే మూడు రెట్లు ఎక్కువ జన్యువులను కలిగి ఉంటుంది.

60. Which of the following statements are correct about 'Exercise Kakadu 2022' (KA22)?

A. It is a biennial exercise.

B. The theme of the exercise is Partnership, Leadership & Friendship.

C. It is Australian Air Force's joint international activity.

Choose the correct answer:

(1) A, B & C

(2) A & B only

(3) B & C only

(4) A & C only

'ఎక్సర్‌సైజ్ కాకడు 2022' (KA22) గురించి క్రింది వ్యాఖ్యలలో సరైనవి ఏవి?

A. ఇది ద్వైవార్షిక ఎక్సర్ సైజ్.

B. 'భాగస్వామ్యం , నాయకత్వం & స్నేహ బంధం' అనే థీమ్ ను ఈ ఎక్సర్ సైజ్ కలిగి ఉంది.

C. ఇది ఆస్ట్రేలియన్ వైమానిక దళం ఉమ్మడి అంతర్జాతీయ కార్యకలాపం.

సరైన జవాబును ఎంపిక చేయండి:

(1) A, B & C

(2) A & B మాత్రమే

(3) B & C మాత్రమే

(4) A & C మాత్రమే

61. Read the following statements about the United Nations High Commissioner for Human Rights:

A. He/she is appointed by the Secretary General of the United Nations.

B. She/he is appointed for a fixed term of 3 years.

C. Volker Turk of Austria is appointed as the High Commissioner for Human Rights in September 2022.

D. He took up his duties in October 2022.

Choose the correct statements:

(1) A, B, C & D (2) A & B only (3) A & C only (4) C & D only

ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌కు సంబంధించి క్రింది వ్యాఖ్యలను చదవండి:

A. ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌చే అతను/ఆమె నియమించబడును.

B. 3 సంవత్సరాల నిర్ణీత కాల వ్యవధికి ఆమె/అతను నియమించబడును.

C. ఆస్ట్రియాకు చెందిన వోల్కర్ టర్క్ సెప్టెంబర్ 2022లో మానవ హక్కుల హైకమిషనర్‌గా నియమితుడయ్యాడు.

D. ఆయన తన బాధ్యతలను అక్టోబరు 2022లో చేపట్టాడు.

సరైన వ్యాఖ్యలను ఎంపిక చేయండి:

(1) A, B, C & D (2) A & B మాత్రమే (3) A & C మాత్రమే (4) C & D మాత్రమే

62. Read the following statements about the FIFA Under-17 Women's Football World Cup:

A. The world cup was held in October 2022.

B. The matches were played in Ahmedabad, Bhubaneshwar and Mumbai.

C. Teams from 16 countries participated in the world cup.

Choose the correct statements:

(1) A, B & C (2) B & C only (3) A & C only (4) A & B only

ఫిఫా (FIFA) అండర్-17 మహిళల ఫుట్‌బాల్ ప్రపంచ కప్ గురించి క్రింది వ్యాఖ్యలను చదవండి:

A. అక్టోబర్ 2022 లో ఈ ప్రపంచ కప్ నిర్వహించబడింది.

B. అహ్మదాబాద్, భువనేశ్వర్, ముంబైలలో ఈ మ్యాచ్‌లు జరిగాయి.

C. ప్రపంచ కప్‌లో 16 దేశాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి.

సరైన వ్యాఖ్యలను ఎంపిక చేయండి:

(1) A, B & C (2) B & C మాత్రమే (3) A & C మాత్రమే (4) A & B మాత్రమే

63. Read the following statements about the 'Flow Chemistry Technology' (FCT) Hub:

A. The Government of Telangana inaugurated the hub in December 2021.

B. The hub was set up at Dr. Reddy's Institute of Life Sciences, Hyderabad.

C. The hub will be an enabler for the pharma industry in India.

D. The hub would function as a Centre of Excellence (CoE).

Choose the correct statements:

(1) A & C only (2) B & D only (3) A, B, C & D (4) B, C & D only

'ఫ్లో కెమిస్ట్రీ టెక్నాలజీ' (FCT) హబ్ గురించి క్రింది వ్యాఖ్యలను చదవండి:

A. తెలంగాణ ప్రభుత్వం ఈ హబ్‌ను డిసెంబర్ 2021లో ప్రారంభించింది.

B. హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్‌లో ఈ హబ్ ఏర్పాటు చేయబడింది.

C. భారతదేశంలోని ఫార్మా పరిశ్రమకు ఈ హబ్ ఒక దోహదకారిగా ఉంటుంది.

D. ఈ హబ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoE) గా పని చేస్తుంది.

సరైన వ్యాఖ్యలను ఎంపిక చేయండి:

(1) A & C మాత్రమే (2) B & D మాత్రమే (3) A, B, C & D (4) B, C & D మాత్రమే

64. During the Telangana Government Delegation's visit to the Davos 2022 World Economic Forum meeting, several investment opportunities were opened up. These include:

A. Hyundai group announced to partner in Mobility Valley.

B. Stadler Rail has come forward to establish the rail-coach factory.

C. Japanese Tuttsan Pharma to invest in the Pharma City.

D. e-Commerce company Meesho to start its business in Hyderabad.

E. Spanish multinational company Chemo Pharma to expand its business in Hyderabad.

Select the correct answer:

(1) A, B, C & D only (2) A, B, D & E only (3) B, C, D & E only (4) A, C & E only

దావోస్ 2022 వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశానికి తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందం పర్యటన సందర్భంగా అనేక పెట్టుబడి అవకాశాలు తెరవబడ్డాయి. వాటిలో కొన్ని:

A. హ్యుండై గ్రూపు, మొబిలిటీ వ్యాలీలో భాగస్వామిగా ఉండటానికి ప్రకటించింది.

B. రైల్-కోచ్ ఫ్యాక్టరీని స్థాపించడానికి స్టాడ్లర్ రైల్ ముందుకు వచ్చింది.

C. ఫార్మా సిటీలో పెట్టుబడులు పెట్టనున్న జపనీస్ టూట్సాన్ ఫార్మా.

D. ఈ-కామర్స్ సంస్థ 'మీషో' హైదరాబాదులో తన వ్యాపారాన్ని ప్రారంభించనుంది.

E. స్పానిష్ బహుళ జాతి సంస్థ 'కెమో ఫార్మా' హైదరాబాదులో తన వ్యాపారాన్ని విస్తరించనుంది.

సరైన జవాబును ఎంచుకొనుము:

(1) A, B, C & D మాత్రమే (2) A, B, D & E మాత్రమే

(3) B, C, D & E మాత్రమే (4) A, C & E మాత్రమే

65. With regard to Pochampally village on the outskirts of Hyderabad, which of the following statements is/are correct?

A. The UN World Tourism Organisation (UNWTO) awarded the 'Best Tourism Village' title to Pochampally village.

B. The award was announced in April 2022.

C. Pochampally 'ikat' designs already hold the Geographical Indications (GI) tag.

Choose the correct answer:

(1) A, B & C (2) A & B only (3) C only (4) A & C only

హైదరాబాద్ శివార్లలోని పోచంపల్లి గ్రామానికి సంబంధించి క్రింది వాటిలో సరైన వ్యాఖ్య(లు) ఏది/ఏవి?

A. ఐక్యరాజ్యసమితి ప్రపంచ టూరిజం సంస్థ (UNWTO) పోచంపల్లి గ్రామానికి 'ఉత్తమ పర్యాటక గ్రామం' బిరుదును ప్రకటించింది.

B. ఈ అవార్డును ఏప్రిల్ 2022లో ప్రకటించారు.

C. పోచంపల్లి 'ఇకత్' డిజైన్‌లు ఇప్పటికే భౌగోళిక సూచికల (GI) ట్యాగ్‌ను కలిగి ఉన్నాయి.

సరైన సమాధానాన్ని ఎంపిక చేయండి:

(1) A, B & C (2) A & B మాత్రమే (3) C మాత్రమే (4) A & C మాత్రమే

66. As per the SIPRI sources, the total global military expenditure increased in real terms in 2021, to reach $2113 billion. Arrange the following first four countries in descending order based on their military budgets in the year 2021:

A. India B. China C. The USA D. The UK

Choose the correct descending order:

(1) B, C, A, D (2) C, B, A, D (3) C, B, D, A (4) D, C, B, A

SIPRI మూలాల ప్రకారం, మొత్తం ప్రపంచ సైనిక వ్యయం 2021లో వాస్తవ పరంగా $2113 బిలియన్లకు చేరుకుంది. 2021 సంవత్సరంలో వారి సైనిక బడ్జెట్‌ల ఆధారంగా క్రింది మొదటి నాలుగు దేశాలను అవరోహణ క్రమంలో అమర్చండి:

A. భారతదేశం B. చైనా C. USA D. UK

సరైన అవరోహణ క్రమాన్ని ఎంచుకోండి:

(1) B, C, A, D (2) C, B, A, D (3) C, B, D, A (4) D, C, B, A

67. India established full diplomatic relations with Israel in the year:

(1) 1956 (2) 1989 (3) 1992 (4) 1998

ఇజ్రాయెల్‌తో భారతదేశం పూర్తి దౌత్య సంబంధాలను ఈ సంవత్సరంలో ఏర్పరచుకుంది:

(1) 1956 (2) 1989 (3) 1992 (4) 1998

68. A wave of pro-democracy protests and uprisings known as 'Arab Spring', took place in the West Asia and North Africa during 2010 and 2011. Consider the following in relation to it:

A. The first demonstration known as 'Jasmine Revolution' took place in Tunisia in December 2010.

B. The second is the Syria's January 25 Revolution of 2011.

Choose the correct answer:

(1) A only (2) B only

(3) Both A & B (4) Neither A nor B

2010, 2011 కాలంలో పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికాలో 'అరబ్ స్ప్రింగ్' అని పిలువబడే ప్రజాస్వామ్య అనుకూల నిరసనలు, తిరుగుబాట్లు జరిగాయి. దీనికి సంబంధించి ఈ క్రింది వాటిని పరిగణించండి:

A. 'జాస్మిన్ రివల్యూషన్' అని పిలువబడే మొదటి ప్రదర్శన డిసెంబర్ 2010లో ట్యునీషియాలో జరిగింది.

B. రెండవది 2011 జనవరి 25 నాడు జరిగిన సిరియా విప్లవం.

సరైన జవాబును ఎంచుకోండి:

(1) A మాత్రమే (2) B మాత్రమే

(3) A & B రెండూ (4) A & B రెండూ కాదు

69. What is the name of the train that runs between Kolkata in India and Khulna in Bangladesh?

(1) Banga Milan Express

(2) Rabindranath Tagore Mail

(3) Bangla Express

